# చలివేంద్రం ఏర్పాటు చేసిన దారేల మహిళలు

**బాటసారుల దాహార్తిని తీర్చటం కోసం దారేలా గ్రామ ప్రజల సేవ భావం అభినందనీయం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** వేసవికాలం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల బాటసారిలు దాహంతో అలమటించే పరిస్థితులు రాకుండా బాటసారుల దాహార్తిని తీర్చిన మహిళల సేవా గుణం అనేకులకు ఆదర్శం. వివరాల్లోకెళ్ళితే.. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలోని దారేల గ్రామ పెద్దలు, మహిళలు కిలగడ కూడలి వద్ద సమిష్టంగా గ్రామస్థులు వారికి తోచినంత చందాలు పోగు చేసుకుని, కొందరు దాతల సహాయంతో పాటు, ఇటుకల పండుగ సందర్భంగా గిరిజన సంప్రదాయమైన పజేరు ద్వారా వచ్చిన నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం నిర్వహణలో మహిళలు గ్రామస్తులు చురుకుగా పాల్గొంటూ ప్రయాణికులకు చల్లని మజ్జిగ అందిస్తూ దాహార్తిని తీర్చడమే కాకుండా పులిహోర ప్రసాదం అందించారు. తీవ్ర ఎండ వేడిలో వారి దాహం తీర్చడం నిజంగా గొప్ప సేవా కార్యక్రమమని పలువురు కొనియాడారు.



మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ముందుకు వెళ్తున్న దారెల గ్రామ ప్రజలకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు వేసవిలో ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గిరిజన ప్రాంత మహిళల రక్షణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు.

ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా.

**చింతపల్లి పెన్ పవర్ మే 9.** రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని స్థానిక ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. చింతపల్లి సర్కిల్ అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో తమ్మింగుల పంచాయతీ పూతికామెట్ట గ్రామంలో భార్య కోనెను హత్య చేసిన భర్త కొర్ర రామారావుకి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు ఖరారు చేయడం వెనుక పోలీసుల కృషి ఎంతో ఉందన్నారు. హత్య సంఘటనపై సర్కిల్ ఇన్స్పెక్టర్ లోతుగా విచారణ చేపట్టి సాక్షుల వివరాలతో సహా న్యాయస్థానానికి చార్జి సీటు సమర్పించడం జరిగిందన్నారు. ఈ విచారణ సమయంలో సాక్షులను పోలీసులు న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరిగిందన్నారు. ఈ తీర్పు మహిళలను వేధించే వ్యక్తులకు కనువిప్పు కలిగిస్తుంది అన్నారు. మహిళలను వేధించిన, హత్య చేసిన శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి బృందాలను పోలీసు శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ఎస్ హెచ్ ఓ మహిళా కానిస్టేబుల్ వారపు సంత, కళాశాల పరిసరాల్లో గస్తీ నిర్వహిస్తున్నారు. మహిళలను ఆకతాయిలు వేధించిన లేదా హింసించిన శక్తి బృందాలు వెంటనే అప్రమత్తమై రక్షణ కల్పించడంతోపాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుంటుందన్నారు.




అలాగే గిరిజన ప్రాంతంలో గంజాయి రవాణా పూర్తిస్థాయిలో కట్టడి చేశామన్నారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి సాగును శత శాతం నియంత్రించామన్నారు. ప్రస్తుతం ఒడిశా గిరిజన ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు గంజాయి రవాణా జరుగుతుందన్నారు. గంజాయి రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టమన్నారు. గంజాయితో పట్టుబడితే కేసులు పెడుతున్నామని ఈ కేసుల్లోనూ నిందితులకు కఠిన శిక్షలను న్యాయస్థానం అమలు చేస్తుందన్నారు. గిరిజనులందరూ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వెంకటరమణ, అన్నవరం ఎస్సై కే. సాయిరాం పాల్గొన్నారు.

# 12 ఏళ్ల తర్వాత ప్రత్యక్షమైన గ్రామదేవత విగ్రహం





**గూడెంపాతవీధిలో వింత ఘటన**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 9:** రద్దీ ప్రాంతాల్లో పిల్లలు తప్పిపోవడం, అడవుల్లో మనుషులు దారి తప్పడం గురించి వింటుంటాం. కానీ ఓ గ్రామదేవత విగ్రహమే అదృశ్యమై, 12 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రత్యక్షమవడం అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంచలనంగా మారింది. ఈ ఘటన గూడెం కొత్తవీధి మండలం గూడెంపాతవీధి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గూడెంపాతవీధి గ్రామ దేవతగా, నాడేలి వంశస్థుల కులదైవంగా పోతురాజుబాబు విగ్రహం ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని ఓ చెట్టు కింద పూజలందుకుంటూ ఉండేది. గ్రామస్తులు నిత్యపూజలతో పాటు ప్రతి ఏడాది ప్రత్యేక పండుగ నిర్వహించి మొక్కులు చెల్లించుకునేవారు. అయితే 2013 ప్రాంతంలో ఆ విగ్రహం అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఎవరైనా దొంగిలించి ఉంటారని గ్రామస్తులు భావించారు. అప్పటి నుంచి అక్కడ పూజలు, ఉత్సవాలు నిలిచిపోయాయి. ఇటీవల నాడేలి కుటుంబానికి చెందిన సూరమ్మ అనే మహిళకు వరుసగా కలల్లో పోతురాజుబాబు కనిపించి "నేను ఇక్కడే ఉన్నాను" అని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో శనివారం నాడేలి కుటుంబ సభ్యులు పాత ప్రదేశానికి వెళ్లి వెతకగా, ఎన్నాళ్లుగానో కనిపించకుండా పోయిన పోతురాజుబాబు విగ్రహం అక్కడే కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే విగ్రహాన్ని, పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విషయం చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించడంతో గిరిజనులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని దేవుడిని దర్శించుకుంటున్నారు. ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# గ్రామ పెద్దలు పైల పోతురాజు ఆర్థిక సహాయంతో విజేతలకు బహుమతులు ప్రధానం ....



- పాల్గొన్న ఎస్సై వై.తారకేశ్వరరావు
- రామాయణం కేవలం పారాయణ గ్రంథమే కాదు... ఆచరణ ప్రధానమైన గ్రంథం....
- మాజీ రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు....

**నాతవరం,పెన్ పవర్ (మే 09):** రామాయణం కేవలం పారాయణ గ్రంథమే కాదని ఆచరణ ప్రధానమైన గ్రంథమని మాజీ రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన నాతవరంలో గల శ్రీ శక్తి పంచాయతన ఆలయం వద్ద నాతవరం జిల్లా పరిషత్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వి.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఇతిహాసాలైన శ్రీ రామాయణం,మహాభారతాలకు సంబంధించిన అంశాలపై లలిత పారాయణ గ్రూపు సభ్యుల మధ్య క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక గ్రామ పెద్దలు, మాజీ రాష్ట్ర ఫామ్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు ఆర్థిక సహాయంతో బహుమతులను స్థానిక ఎస్సై వై.తాగేశ్వర రావు,పోతురాజు చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ ఇతిహాసాలైన శ్రీ రామాయణం, మహాభారతాల నుండి ఎన్నో విషయాలను తెలుసుకొని వాటిని ఆచరణ సాధ్యంలో పెడితే మానవులు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని, సమాజానికి ఆదర్శంగా ఉంటారని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలైన సామూహిక పారాయణాలు,హరి భజనలు చేపట్టడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని,ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని ఎస్సై వై.తార్గేశ్వరరావు అన్నారు. ముందుగా ఎస్సై తారకేశ్వరరావు, పోతురాజు,తెలుగు మాస్టారు లను సాల్వ్ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ విజయాతులైన భారతి,వాణి,యర్రా ప్రకాష్,అరవ శ్రీనివాస్,కొమ్మన వరాహలరావు, తదితర గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.





## సంతలో చెట్లు కొమ్మలు తొలగించాలి

- భారీ ఈదురు గాలులతో చెట్లు కూలి ప్రాణ నష్టం జరిగే అవకాశం.
- సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల శనివారం వారపు సంతలో భారీ చెట్ల క్రింద పందిరిలు వేసి వ్యాపారస్తులు వ్యాపారం చేసే క్రమంలో భారీ ఈదురుగాలతో వర్షం కురిస్తే చెట్లుకూలి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని, దీనిపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు దేవేంద్రుడు పరశురామ్, జయరాం, దాసు, బొల్లిబాబు, సీతారాం సంబంధిత అధికారులను కోరారు. వేసవి దృష్ట్యా భారీ గాలి వానలకు సంతలో భయం గుప్పెట్లో వ్యాపారం కొనసాగిస్తున్నామని పంచాయతీ, అటవీశాఖ అధికారులు స్పందించి భారీగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. పెదబయలు వారపు సంతలో ఈ నెల 4న చెట్టు కూలి ముగ్గురు మహిళ వ్యాపారస్తులు మరణించిన ఘటన వారు గుర్తు చేశారు. సంత మధ్యలో భారీ మర్రి చెట్టు ఉన్నాయని, వాటి కింద సంత రోజు వ్యాపారస్తులే కాక, మిగతా రోజునా మనుష్యులు కూడ సేదతీరుతున్నారని, మూగజీవాలు కూడా ఉంటున్నాయని, అటువంటి సందర్భంలో భారీ ఎదురుగాలులు వీస్తే చెట్టు కూలి ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చెట్ల కొమ్మలను తొలగించి ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, కృష్ణ, మంగళన్న, అర్జున్, కాసు బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ సిగ్నల్ లేక గిరిజన గ్రామాల ప్రజల అవస్థలు



**జి.మాడుగుల, పెన్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా మే (9)** జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ పరిధిలోని మారుమూల నెయ్యలబంధ గ్రామంలో గత మూడు నెలలుగా జియో టవర్ సిగ్నల్ నిలిచిపోవడంతో ఆకుతోట, బొందులపనుకు, సీతబంధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెల్‌ఫోన్ సిగ్నల్ లేకపోవడంతో గ్రామస్తులు అత్యవసర సమయంలో కూడా బయట ప్రపంచంతో సంబంధాలు కొనసాగించలేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు నిత్యావసరంగా మారిన నేపథ్యంలో సిగ్నల్ సమస్య ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారింది. వైద్య అత్యవసర పరిస్థితులు, విద్యార్థుల ఆన్‌లైన్ సేవలు, బ్యాంకింగ్ లావాదేవీలు, ప్రభుత్వ సమాచారాన్ని పొందడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్య పరిస్థితుల్లో అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడానికీ అవకాశం లేక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సిగ్నల్ కోసం కొండచరియలు, ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు, టవర్ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే టవర్ మరమ్మతులు చేపట్టి సిగ్నల్ పునరుద్ధరించాలని తెదేపా నాయకుడు కొండబాబు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అట్టహాసంగా కనకమహాలక్ష్మి దేవస్థానం

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

- నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం
- భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం ఎం.పీ భరత్
- ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం
- ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు
- అమ్మవారి సేవలో నిరంతరం తరిస్తాం : చైర్మన్ కందుల నాగరాజు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 09 :** నగరంలోని బురుజుపేటలో వెలసిన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఉదయం వైభవంగా నిర్వహించబ డింది. ఆలయానికి చేరుకున్న నూతన పాల కవర్గ సభ్యులు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్ణయించిన శుభ ముహూర్తంలో చైర్మన్‌గా కందుల నాగరాజు, ఇతర పాలకవర్గ సభ్యులు తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో శో భారాణి ఆధ్వర్యంలో, ఏఈఓ రాజేంద్ర కుమార్ సమక్షంలో నిర్వహించారు. వేదమంత్రాలు, మం గళ వాయిద్యాల నడుమ అర్చకులు నూతన పాలకవర్గ సభ్యులకు ఆశీర్వచనాలు అందజే శారు. కార్యక్రమానికి విశాఖ ఎంపీ , జనసేన పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు , హాజరై మాట్లా డారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ దేవస్థానానికి మంచి పేరు తీసుకురావాలని పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఆధ్యాత్మి కతతో సేవా భావాన్ని కలగలిపి ముందుకు సాగాలని, ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎం.పీ.భరత్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉం టుందని తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని మరిం తగా పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నూతన చైర్మన్ కందుల నాగరాజు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ఈ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. మిగిలిన సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇలవేల్పుగా ఉన్న అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌక ర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామ ని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి , ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు సహా ప్రజాప్రతినిధు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీజేపీ నేతలు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమా నులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వేలాదిమంది తరలిరావడంతో ఆలయ ప్రాంగ ణం సందడిగా మారింది. అనంతరం తొలి పాలకవర్గ సమావేశాన్ని నూతన చైర్మన్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలి

- ప్రభుత్వం వెంటనే గిరిజన ఉద్యోగ భద్రత చట్టం తేవాలి.
- జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** షెడ్యూల్ ఏరియాలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలని జాతీయ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో అరకు, పాడేరు, ముంచంగిపుట్టు ప్రాంత గిరిజన నిరుద్యోగ యువత దుస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాల్లో గిరిజనులకు ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ, ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజన యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. భూములు కోల్పోయి, ప్రాజెక్టుల కోసం నిర్వాసితులైన గిరిజన బిడ్డలకు కనీసం ఉద్యోగం కూడా రావడం లేదని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే కళ్లు తెరవాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ఉద్యోగ భద్రత చట్టాన్ని తక్షణమే అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అమలు చేయాలనీ, షెడ్యూల్డ్ ఏరియాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో 100 శాతం పోస్టులు స్థానిక షెడ్యూల్డ్ తెగలకే కేటాయించేలా జీవో విడుదల చేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ నెల 28వ తేదీన జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాన్ని ఎజెండాలో చేర్చి, సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి పేరుతో వచ్చే కార్యాలయాలు, ప్రాజెక్టుల్లో స్థానికేతరులను నియమించి, స్థానిక గిరిజనులను గుమస్తాలుగా, వాచ్‌మెన్‌లుగా కూడా తీసుకోవడం లేదనీ, ఇది దారుణం" అని నీలకంఠం విమర్శించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి, గిరిజన యువతకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని గిరిజన సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతియుత రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.








## నల్లబెల్లి ప్రమాదకర వాటర్ ఫాల్ వద్ద కంచె ఏర్పాటు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మే 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ నల్లబెల్లి గ్రామంలోని ప్రమాదకరమైన వాటర్ ఫాల్ వద్ద శనివారం పంచాయతీ క్లాప్ మిత్రాలు, సీఆర్పీ కలిసి కంచె ఏర్పాటు చేశారు.వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, పర్యాటకులు వాటర్ ఫాల్ ప్రాంతానికి వెళ్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా కర్రలతో ఫెన్సింగ్ నిర్మించారు. గత సంవత్సరం ఈ వాటర్ ఫాల్లో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సీఆర్పీ బాలరాజు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మారాలి.. సి ఐ జి శంకర్రావు..




**చీపురుపల్లి పెన్ పవర్ మే 9** :చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో వారి నడవడికను మార్చుకోవాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు హెచ్చరించారు. శనివారం నాడు చీపురుపల్లి సర్కిల్ కార్యాలయంలో స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు రప్పించి వారి ప్రవర్తన మార్చుకొని మంచివారిగా మారకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని పరు సూచనలు చేశారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లుగా సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే చట్ట పరధిలో కఠిన చర్యలు తీసుకొని శిక్షింపబడతారని సూచించారు .సర్కిల్ పరిధిలో నమోదైన ప్రతి రౌడీషీటర్ పైన పోలీసులు ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ నిఘా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు, గరివిడిఎస్ఐ లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో ప్రతిభ

కనబరిచిన నాతవరం హైస్కూల్ విద్యార్థి జస్వంత్.....




**నాతవరం,పెన్ పవర్ (మే 09):** రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో నాతవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థి జస్వంత్ ప్రతిభ కనబరిచినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 5,6,7 తేదీల్లో కర్నూలు జిల్లా వెనుగొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో అనకాపల్లి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమి ఫైనల్స్ వరకు చేరుకొని రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానాన్ని కైవాసం చేసుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన అనకాపల్లి జిల్లా బేస్బాల్ జట్టు సభ్యులైన నర్సీపట్నం శ్రీ విద్యాంజలి స్కూల్,విద్యార్థి దుర్గాప్రసాద్, మాకవరపాలెం విద్యార్థి ఎస్ తులసిరాజు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు.అదేవిధంగా నాతవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన అనిమరెడ్డి జస్వంత్ తండ్రి వరహాల బాబు అనకాపల్లి జిల్లా జట్టులో సభ్యునిగా పాల్గొని తన ప్రతిభను చాటడం నాతవరం ప్రాంతానికి గర్వకారణమని,అలాగే కృష్ణా దేవి పేట ఏ ఎల్ పురం జడ్పీ హైస్కూల్ కు చెందిన చైతన్య నాయుడు కూడా జిల్లా జట్టులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.ఈ జట్టుకు బేస్బాల్ చైర్మన్ హక్షత్ కృష్ణ,జట్టు కోచ్ గా డి.రవి పిడి,సమర్థవంతంగా మార్గ నిర్దేశం చేశారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర ,జాతీయ స్థాయిలకు ఎదుగుతున్న తీరు ఎంతో ప్రోత్సాహకరమని,యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఆకాంక్షిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని మండల నాయకులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

## మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు... డీఎస్పీ రాఘవులు.



**చీపురుపల్లి పెన్ పవర్ మే 9 :** నేటి యువత గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ కాలనీ ప్రాంతాలలో కార్డెన్ ఎండ్ చర్ఫ్ కార్యక్రమాన్ని ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అనుమానం ఉన్నచోట్ల చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తప్పుడు మార్గాల వైపు ప్రయాణించకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా పిల్లల నడవడిక పైన దృష్టి సారించాలని సూచించారు. పిల్లల వ్యవహార శైలి పట్ల ఇటువంటి అనుమానం కలిగిన పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. అంతేకాకుండా మత్తు పదార్థాలను సేవించిన, అమ్మ చూపిన, నిల్వ ఉంచిన చట్ట పరిధిలో దోషులుగా గుర్తిస్తామన్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా డిఎస్పీ తెలిపారు. అదే విధముగా సైబర్ నేరాలు, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన కలిగే నష్టాల కొరకు ప్రజలకు వివరించారు. ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, రహదారి భద్రతకు సంబంధించి హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేకించి మహిళల పట్ల అనుచిత ప్రవర్తన చేసిన, ఈ టీజింగ్లకు పాల్పడిన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. శనివారం నాడు అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ కాలనీలో జరిపిన ప్రత్యేక కార్డెన్ చర్ఫ్ కార్యక్రమంలో 160 ఇల్లులను చర్చిచేసి 260 మంది పబ్లిక్ తో మాట్లాడడం జరిగిందన్నారు. అదేవిధంగా రికార్డులు లేని 12 వెహికల్ ను సీజ్ చేయటం తో పటు అనుమానితులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ జరిపామన్నారు. చెడు నడత కలవారిపైన ప్రత్యేక దృష్టి పోలీసులు సాధించారని స్టేషన్ పరిధిలో చెడు నడత గలవారు సక్రమ మార్గాలను ఎంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు... ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, గరివిడి ఎస్ఐ లోకేష్, గుర్ల ఎస్సై నారాయణరావు, చీపురుపల్లి గరివిడి బుధ రాయవలస గుర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాల లో విద్యార్థుల ప్లేస్‌మెంట్ పై ఘనంగా పేరెంట్స్ అభినందన సభ



**గాజువాక పెన్ పవర్,మే09:** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్ గ్రౌండ్స్‌లో విద్యార్థుల విశిష్ట ప్లేస్‌మెంట్ విజయాలను పురస్కరించుకుని విద్యార్థుల తల్లిదండ్రుల అమూల్యమైన సహకారాన్ని గౌరవిస్తూ ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ అభినందన సభ కార్యక్రమం నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు 150కు పైగా ప్రముఖ సంస్థల నుండి మొత్తం 1989 ప్లేస్‌మెంట్ ఆఫర్లను సాధించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఇది విద్యా ప్రమాణాలు, నైపుణ్యాభివృద్ధి మరియు కెరీర్ ఆధారిత శిక్షణలో సంస్థ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెఫ్టినెంట్ కమాండర్ రిటైర్డ్ మణి మహేష్ అప్పికొండ , వైస్ ప్రెసిడెంట్, వెల్స్ ఫార్గో, బెంగళూరు, నారా సురేష్ , డెలివరీ మేనేజర్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్, ఇన్ఫోసిస్ లిమిటెడ్, విజాగ్; మరియు ఒరుగంటి నరేష్ కుమార్ , సీఈఓ, సింబయోసిస్ టెక్నాలజీస్ ఐటీ పార్క్, విజాగ్, జీబీ-చైర్మన్-వీఐఐటీ పాల్గొన్నారు.

ముఖ్య అతిథులు విద్యార్థులకు ఉత్తమ కెరీర్ అవకాశాలు కల్పిస్తున్న సంస్థను అభినందిస్తూ, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్ష ప్రసంగంలో డా. లావు రతయ్య, విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థుల విజయం తల్లిదండ్రుల అంకితభావం, అధ్యాపకుల కృషి మరియు నాణ్యమైన విద్య పట్ల సంస్థ నిరంతర కట్టుబాటు ఫలితమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రేరణాత్మక ప్రసంగాలు, తల్లిదండ్రుల సన్మానం మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తమ పిల్లల విజయాలను ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికపై గుర్తించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఈఓ డా. ఎన్. శ్రీకాంత్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, విఐఐటి ప్రిన్సిపల్ డా. జె. సుధాకర్, డీన్లు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొని ముఖ్య అతిథులు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం విద్యా ప్రావీణ్యం, సమగ్ర అభివృద్ధి మరియు విద్యార్థులు-తల్లిదండ్రులు-సంస్థ మధ్య ఉన్న అనుబంధ విలువలను మరింత బలోపేతం చేసింది.

## ప్రమాదాల నివారణకు పోలీస్ నిబంధనలు పాటించండి.



**టెక్కలి, పెన్ పవర్ మే 9** : ప్రమాదాల నివారణకు పోలీసు నిబంధనలు కచ్చితంగా పాటించాలని శక్తి టీం 4 సిబ్బంది తెలిపారు. కోటబొమ్మాళి మండలం, కురుడు పంచాయతీ, పాకివలస గ్రామం, గంగ సాగరము వద్ద ఉపాధి వేతనదారులకు శనివారం శక్తి టీం-4 బృందం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా బాల బాలికలు స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించారు. జాతీయ రహదారిలో, రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం అన్నారు. ప్రమాదాలు చెప్పి రావు గనక, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, హెల్మెట్లు ధరించడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. జాతీయ రహదారి హెల్ప్ లైన్ నెంబర్ 1033, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 181 , 112, 1091, నెంబర్లు ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. వేధింపులు గృహహింస, పోక్సో కేసులు, 1930 సైబర్ మోసానికి గురైనట్లయితే ఈ నెంబర్ కి ఫిర్యాదు చేయాలన్నారు. మారకద్రవ్యాలు సరఫరా వినియోగం కోసం 1972 (యాంటీ డ్రగ్స్) ,1098 బాల్య వివాహాలు ,బాల కార్మికుల కొరకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి శక్తి టీం సభ్యులు ఎం.గిరిధర్, డి.శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ ధనలక్ష్మి, ఉపాధి హామీ పథకం సూపర్వైజర్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిక్కోలు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన రమ్య

- దీజీపురం హై స్కూల్ ఉపాధ్యాయులు హర్షం




**టెక్కలి, పెన్ పవర్ మే 9 :** సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని మద్దెల రమ్య ఎస్ ఎస్ సి పరీక్షలో 581 మార్కులు సాధించి సిక్కోలు షైనింగ్ స్టార్ అవార్డ్ కు ఎంపిక అయింది. శ్రీకాకుళం లోని అంబేద్కర్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవములో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖాధికారి వారి చేతుల మీదుగా ప్రశంసాపత్రము, జ్ఞాపిక అందుకుంది. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగన్న మాట్లాడుతూ సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన రమ్య క్రమశిక్షణతో చదివి సంతబొమ్మాళి మండలంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులందరీ కంటే ఎక్కువగా 581 మార్కులు సాధించి మండలానికి, పాఠశాలకు పేరు తీసుకువచ్చిందని అన్నారు. రమ్య తరువాత బ్యాచ్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. రమ్య అత్యధిక మార్కులు సాధించడం పట్ల విద్యార్థులు, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ద

## టెక్కలి జిల్లా ఆసుపత్రికి ఉచిత నీటి సరఫరా ప్రారంభించిన తిలక్

- ప్రభుత్వ నిర్లక్ష్యం పై తీవ్ర ఆగ్రహం
- అచ్చన్నాయుడు నిర్లక్ష్యం వల్లే రోగులకు ఇబ్బందులు



**టెక్కలి, పెన్ పవర్ మే 9** : టెక్కలి జిల్లా ఆసుపత్రిలో తీవ్ర మంచినీటి కొరత ఏర్పడి రోగులు పడుతున్న కష్టాలను శుక్రవారం స్వయంగా పరిశీలించిన వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ శనివారం ట్యాంకర్ ద్వారా ఆసుపత్రికి ఉచిత నీటి సరఫరాను ప్రారంభించారు.. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ రోగులు నెల రోజుల నుంచి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. స్థానిక మంత్రి అచ్చన్నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించకపోతే రోగులకు అండగా పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

